ఉత్తమ సేవలకు ప్రశంస

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులకు ఎంపికైన జిల్లాలోని పలువురు అధికారులకు ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రశంస పత్రాలు అందజేశారు. శుక్రవారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి, కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతులమీదుగా అవార్డులు అందించి అభినందించారు.

– సాక్షి, ఒంగోలు



ప్రశంస పత్రాలు అందుకుంటున్న బీసీహెచ్.ఓబులేసు(డీఆర్‌ఓ), కె.శ్రీధర్‌రెడ్డి(స్పెషల్ కలెక్టర్, ఎల్‌ఏ), జి.జోసెఫ్‌కుమార్(పీడీ, డ్వామా), డాక్టర్ బి.రవి(జేడీ, పశుసంవర్ధక శాఖ), ఎ.కిరణ్‌కుమార్(డీఈఓ), ఎం.వెంకటేశ్వరరావు(ఈడీ, బీసీ కార్పొరేషన్), ఎస్.పద్మశ్రీ(డీఎస్‌ఓ), పి.శ్రీమన్నారాయణ(సీఈఓ, స్టెప్), డాక్టర్ టి.వెంకటేశ్వర్లు(డీఎంహెచ్‌ఓ), కె.వెంకటేశ్వర్లు(ఎస్ఈ, ఏపీసీపీడీసీఎల్), డి.బాలశంకర్‌రావు(ఎస్ఈ, ఆర్‌డబ్ల్యూఎస్), ఎ.జగన్నాథరావు(డీడీ, జిల్లా ట్రెజరీ), కె.హరికృష్ణ(డీఎం, మార్క్‌ఫెడ్)



గౌస్‌బాషా(ఏడీ, ఎస్‌అండ్‌ఎల్ఆర్), పి.శ్రీహరి (పీడీ, మెప్మా), పి.వరుణరెడ్డి(అడిషనల్ సూపరింటెండెంట్, జిల్లా జైలు), టి.నారాయణ(పీడీ, డీఆర్‌డీఏ), ఎస్.శ్రీనివాసరావు(జిల్లా వ్యవసాయాధికారి), జి.బాలసుబ్రహ్మణ్యం(జిల్లా యోగా మాస్టర్), డాక్టర్ టీవీవీఎస్ ఎంఎస్.భీమనాథ్(జిల్లా ఆయుష్ అధికారి), బి.చిరంజీవి(జెడ్పీ, సీఈఓ), టి.రాజశేఖర్(జిల్లా భూగర్భగనులశాఖ అధికారి), వై.రామకృష్ణయ్య(మున్సిపల్ కమిషనర్, చీమకుర్తి), డి.శ్రావణ్‌కుమార్(కలెక్టర్ పీఎస్), టి.రవి(ఏఓ, కలెక్టరేట్), ఎన్.మధుసూదన్‌రావు(జిల్లా మలేరియా యూనిట్ అధికారి), సీహెచ్.బంగారుబాబు(స్టేషన్ ఫైర్ ఆఫీసర్), ఆర్.నరసింహరావు,



ఎం.శివకుమారి, బి.అశోక్ కుమార్ (ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు), ఎ.మాధవరావు(ఎంవీఐ)



ఉత్తమ సేవా పతకాలు అందుకుంటున్న బి.లక్ష్మీనారాయణ(ఎస్‌డీపీఓ, దర్శి), కె.వెంకటమోహన్‌రావు(హెసీ), ఎంఎస్ఎస్.అశోక్ బాబు(అడిషనల్ ఎస్పీ, ఏఆర్), కె.వెంకటశివ సుబ్బారావు(ఏఆర్ ఎస్సై) ,ఎన్.రామచంద్రరావు(ఏఆర్ ఎస్సై), డి.శివనాయక్(ఏఆర్ హెచ్‌సీ), ఆర్.వెంకట శంకరబాబు(ఎఆర్ హెచ్‌సీ), ఎన్.చంద్రలీల(ఏఎస్సై), ఎం.నాగలక్ష్మి(ఏఎస్సై), ఖాదర్‌మొహిద్దిన్(ఏఎస్సై), ఎస్‌కే మహబూబ్‌బాషా(ఏఎస్సై) (కుడి నుండి ఎడమకు)

రాష్ట్రంలో రౌడీరాజ్యం

- పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలే నిదర్శనం
- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: రాష్ట్రాన్ని రౌడీరాజ్యంగా చేశారని, అందుకు పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన ఎన్నికలే నిదర్శనమని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. పులివెందుల పేరు చెపితే గుర్తుకు వచ్చే నాయకుడు వైఎస్సార్ అన్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోనే అత్యంత బలమైన నాయకుడిగా, చరిష్మా కలిగిన నాయకుడిగా వైఎస్సార్ గుర్తుకు వస్తారని తెలిపారు. పులివెందుల సిటీని తలపించేలా అభివృద్ధి చేశారన్నారు. అక్కడ ఇంటర్నల్ డ్రైనేజీ ఉంటుందని, ప్రాథమిక పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటీ వరకు పాఠశాలలు, జేఎన్‌టీయూ, మెడికల్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, న్యాయస్థానం అక్కడ ఉన్నాయన్నారు. పులివెందుల బస్టాండ్, మార్కెట్ యార్డ్‌లను రాష్ట్రంలో మరెక్కడా చూడలేమని, అక్కడ ఉన్న రోడ్లు ఉద్యానవనంలా కనిపిస్తాయన్నారు. అటువంటి ప్రాంతంలో ఎన్నికలు చేయాలంటే చంద్రబాబు నాయుడికి శక్తి, దమ్ము సరిపోలేదని, ఎన్నికలు సక్రమంగా చేస్తే చిత్తు చిత్తుగా ఓడిపోతామని భయపడ్డారన్నారు. పులివెందుల జెడ్పీటీసీ స్థానానికి 11 మంది పోటీచేస్తే ఇద్దరికే ఓట్లు పోలయ్యాయని, మిగిలిన ఎవరికీ ఓట్లు పడలేదన్నారు. దొంగ ఓట్లు వేసే వాడికి 100 టీడీపీకి, ఒక ఓటు వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా గుద్దాలని చెప్పారని, మిగిలిన 9మంది మిగిలి పోయారనే ఆలోచనే వారికి లేదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఎన్నికలు ఇంకొకటి లేవన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే పులివెందుల, ఒంటిమిట్టలో రీపోలింగ్ జరపాలని ఆయన సవాల్ విసిరారు. లోకేష్ ఎర్రబుక్ అంటూ ఎర్రిపాలన చేసుకుంటూ పోతున్నాడని ఎద్దేవా చేశారు. లోకేష్ మిడిమిడి జ్ఞానంతో ఒక ట్వీట్ చేశాడని, ఆ పాలన ఎలాగుందో ట్వీట్ కూడా అలాగే ఉందని, ఆ పోస్టులో జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పొన్నతోట మల్లికార్జున ఉండటం గమనించలేకపోయాడన్నారు. అదే విధంగా కలెక్టర్ చేసిన ట్వీట్‌లో దొంగ ఓటర్లు ఉన్నారని ప్రెస్‌మీట్‌లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తావించగానే ఆ ట్వీట్‌ను కలెక్టర్ డిలీట్ చేశారని, ఈ విధంగా వివిధ ప్రాంతాల నుంచి వందల మంది టీడీపీ వాళ్లతో దొంగ ఓట్లు వేయించారని మండిపడ్డారు. సమావేశంలో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు ఏకుల ముసలారెడ్డి, గంట వెంకట రమణారెడ్డి, పి.కృష్ణారెడ్డి, డి.వెంకటేశ్వర్లు, కె.ఓబులరెడ్డి, ఆళ్ల ఆంజనేయరెడ్డి, సయ్యద్ జబీవుల్లా, ఆర్.అరుణాబాయి, పి.రాములు నాయక్, సూరె రమేష్, వై.వెంకటేశ్వరరెడ్డి, పల్లె సరళ, ఎనిబెర శార, షేక్ ఫజుల్ పాల్గొన్నారు.

యూరియా 3 బస్తాలిస్తే ఎలా?



యూరియా కోసం కంభం రైతు సేవా కేంద్రంలో వీఏఏ వద్ద గుమిగూడిన రైతులు

కంభం: పంటల సేద్యానికి అవసరమైన ఎరువులను ప్రభుత్వం సకాలంలో అందించలేకపోవడంపై రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన యూరియాలో పది శాతం కూడా స్టాక్ రాకపోవడం.. వచ్చిన కొద్దిపాటి యూరియా కూడా గంటల వ్యవధిలోనే అయిపోతుండటంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రైతు సేవా కేంద్రంలో రూ. 266కు లభించే యూరియా బయట మార్కెట్‌లో రూ.350 నుంచి రూ.450కు విక్రయిస్తుండటంతో రైతులు కొనేందుకు వెనకడుగు వేస్తున్నారు. కంభం మండలంలో 8 రైతు సేవా కేంద్రాలుండగా ఎప్పుడు ఎక్కడ యూరియా అందుబాటులో ఉంటుందో తెలియని పరిస్థితి. ఒక్కో రైతుకు కేవలం మూడు బస్తాలు మాత్రమే ఇస్తుండటంతో అది సరిపోదని రైతులు గగ్గోలు పెట్టారు. కూటమి నాయకుల మితిమీరిన జోక్యంతో చాలా మంది రైతులకు ఆ 3 బస్తాల యూరియా కూడా దక్కలేదు. శుక్రవారం కంభం రైతు సేవా కేంద్రంలో యూరియాను టీడీపీ నాయకులు చెప్పిన వారికే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పంపిణీ చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 240 బస్తాల యూరియా మధ్యాహ్నానికే అయిపోవడంతో మిగిలిన రైతులు వెనక్కు వెళ్లిపోయారు.

దూపాడు మసీదులో సంఘటన దురదృష్టకరం

- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: త్రిపురాంతకం మండలంలోని దూపాడు మసీదులో చోటుచేసుకున్న సంఘటన దురదృష్టకరమని ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. గుర్తు తెలియని దుండగులు మసీదు తాళాలు పగులకొట్టి జానిమాస్‌లను తగులపెట్టిన సంఘటనపై ఆయన స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన దూపాడు వెళ్లి మసీదును సందర్శించారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయాలకు, పక్షపాతాలకు తావివ్వకుండా దర్యాప్తు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, మసీదు ఇమాం షేక్.ఇబ్రహీం, వెంకటేశ్వర్లు, కాశిరెడ్డి, కాలం వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

పులి దాడిలో గాయపడిన ఆవు మృతి

అర్ధవీడు: మండలంలోని దొనకొండ గ్రామానికి చెందిన రైతు పీరాసాబ్‌కు చెందిన ఆవు జూన్ 20వ తేదీన అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లగా పెద్దపులి దాడి చేసిన విషయం తెలిసిందే. పులి బారి నుంచి తప్పించుకుని తీవ్ర గాయాలతో గ్రామ సమీపంలో వచ్చి పడిపోయిన ఆవుకు చికిత్స చేయించగా కాస్త కోలుకుంది. అయితే రోజుల వ్యవధిలోనే ఆవు ఆరోగ్యం క్షీణించి శుక్రవారం మృతి చెందినట్లు రైతు తెలిపారు. మృతి చెందిన ఆవుకు నష్ట పరిహారం అందజేస్తామని డీఆర్‌ఓ ముక్కు ప్రసాదరెడ్డి తెలిపారు. జూలై, ఆగస్టు నెలల్లో అటవీ ప్రాంతంలో పెద్ద పులులు ఎక్కువగా సంచరిస్తాయని, అడవిలోకి పశువులను తోలవద్దని ప్రజలకు సూచించారు.



మార్కాపురం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న అన్నా



మార్కాపురం రెడ్డి మహిళా కళాశాలలో జెండా ఆవిష్కరిస్తున్న జంకె



జార్జి కాలేజీలో జెండా ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి సురేష్



మార్కాపురం : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ త్రివినాగ్

స్వేచ్ఛా సంరంభం

- ఊరూవాడా ఘనంగా స్వాతంత్య్ర దిన వేడుకలు
- సమరయోధులు, మహనీయులకు ఘన నివాళి
- పాఠశాలల్లో విద్యార్థులకు బహుమతులు పంపిణీ

సాక్షి నెట్‌వర్క్: స్వాతంత్య్ర దిన వేడుకలు శుక్రవారం ఊరూవాడా వేడుకగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. క్రీడాకారులకు దుస్తులు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ, పేద వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గిద్దలూరు రెవెన్యూ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ ఆలస్యమైంది. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి కోసం వేచి ఉండి ఉదయం 11 గంటల తర్వాత జెండా ఎగురవేయడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి.



పొదిలిలో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి ప్రత్యూష



బేస్తవారిపేట : జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై రవీంద్రారెడ్డి



కొమరోలు జెండా వందనం చేస్తున్న ఎంపీపీ అమూల్య



కంభం : జెండా వందనంలో మాజీ సైనికులు



రాచర్ల : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ ఖాశింబీ



అర్ధవీడు : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ నాగార్జునరెడ్డి



మార్కాపురం ఏ వన్ కాలేజీలో జెండా ఆవిష్కరిస్తున్న షంషేర్ అలీబేగ్



తర్లుపాడు ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భూలక్ష్మి



తర్లుపాడులో 300 అడుగుల జాతీయ జెండాతో జెడ్పీ విద్యార్థులు



కొనకనమిట్లలో జెండా ఆవిస్కరిస్తున్న ఎంపీపీ మురళీకృష్ణ



ఉప్పలపాడు పీహెచ్‌సీలో జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్లు సుష్మ, సుగుణకుమార్



గిద్దలూరు : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లక్ష్మి

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో గోపూజోత్సవం


గోపూజలో పాల్గొన్న భక్తులు

గిద్దలూరు రూరల్: శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం గోపూజోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. శనివారం స్వామి వారి కల్యాణ మహోత్సవం, గ్రామోత్సవం సందర్భంగా కోలాట ప్రదర్శనతోపాటు భక్తులకు అన్న సంతర్పణ చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చల్లా బాలనరసింహులుయాదవ్ తెలిపారు.

మసీదుకు నిప్పు హేయమైన చర్య


మసీదు వద్ద ఎంపీజే నాయకులు

కంభం: పురాతన మసీదుకు దుండగులు నిప్పంటించడం హేయమైన చర్య అని ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి షంషీర్ బేగ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో మసీదుకు ఈనెల 13వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది దొంగతనానికి వచ్చిన వారి పని కాదని ఎవరో దురుద్దేశంతో చేసిన పనిగా స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. కులమతాలకు అతీతంగా అందరూ కలసిమెలసి ఉండే ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని అభిప్రాయపడ్డారు.

మత సామరస్యాన్ని దెబ్బతీయొద్దు

మార్కాపురం: మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు కొన్ని మతోన్మాద శక్తులు ప్రయత్నించడం సమాజానికి మంచిది కాదని ఎంపీజే రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే రజాక్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన త్రిపురాంతకం మండలం దూపాడులోని పురాతన మసీదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 160 సంవత్సరాల పురాతన చరిత్ర కలిగిన మసీదుకు నిప్పు పెట్టడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

వద్దమ్మా మీ వాయనం.. బురద రోడ్డు మీద రాలేం!

గిద్దలూరు రూరల్:

బురద, మురుగుతో కూడిన రోడ్లు ప్రజలను ఎంతలా ఇబ్బందులకు గురిచేస్తున్నాయో తెలిపే సంఘటన ఇది. బొట్టు పెట్టి పేరంటానికి పిలిస్తే ఏ మహిళైనా వెళ్లకుండా ఉంటారా? గిద్దలూరు పట్టణంలో మాత్రం బురద రోడ్డు కారణంగా ఆ వీధిలో శుభకార్యాలకు మహిళలు వెళ్లలేకపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని రాజానగర్‌లో పుట్ట వద్ద గల రోడ్డు ఇటీవల వర్షాలకు బురదమయమైంది. అడుగు తీసి అడుగు వేయాలన్నా, ద్విచక్రవాహనాలపై వెళ్లాలన్నా సాధ్యపడటం లేదు. శ్రావణ శుక్రవారం సందర్భంగా వాయనం తీసుకునేందుకు సిద్ధమైన మహిళలు, గృహ ప్రవేశానికి హాజరుకావాల్సిన వారు బురద రోడ్డులో వెళ్లలేక అవస్థలు ఎదుర్కొన్నారు. బైకులను వీధి ప్రారంభంలోనే పార్కింగ్ చేశారు. మినరల్ వాటర్ బబుల్స్ కూడా తీసుకెళ్లలేక అక్కడే ఉంచారు. రాజానగర్ పుట్ట వద్ద గల వీధిలో ఇటీవల సుమారు 12 మంది నూతన గృహాలు నిర్మించుకున్నారు. వీరి నుంచి బిల్డింగ్ ప్లాన్ అనుమతుల కోసం చలానా రూపంలో భారీగా నగదు తీసుకుంటున్న నగర పంచాయతీ అధికారులు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్లు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


బురద రోడ్డులో వెళ్ల లేక బైక్ పై మహిళను దించుతున్న స్థానికుడు


బురద రోడ్డు మీద నడిచేందుకు ఇబ్బంది పడుతున్న మహిళ

విచ్చలవిడిగా మద్యం విక్రయాలు

గిద్దలూరు రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మద్యం, మాంసం విక్రయాలపై నిషేధం ఉన్నప్పటికి గిద్దలూరు ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా బెల్టుషాపులు నిర్వహించారు. పట్టణంలోని పాతబద్వేల్ రోడ్డులో రామాలయం వీధిలో కొందరు మందుబాబులు శుక్రవారం బహిరంగంగా మద్యం తాగుతూ కనిపించారు. వారిని ఫొటో తీసేందుకు ప్రయత్నించగా మందు గ్లాసులు అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. పట్టణంలో మొత్తం 5 మద్యం షాపులు, ఒక బార్ ఉండగా.. గురువారం సాయంత్రమే బెల్ట్ షాపులకు భారీగా మద్యం తరలించినట్లు ఆరోపణలున్నాయి. పంద్రాగస్టు సందర్భంగా నిషేధాన్ని అడ్డుపెట్టుకుని అధిక ధరలకు విక్రయించారు. బెల్ట్ షాపులను కట్టడి చేసేందుకు ఎక్సైజ్‌శాఖ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


రామాలయం వీధిలో అరుగుపై మద్యం నింపిన గ్లాసు

బ్యాంక్ ఆఫీసర్‌గా ఎంపికైన విద్యార్థికి అభినందన

మార్కాపురం: భారతీయ స్టేట్ బ్యాంకు విడుదల చేసిన జూనియర్ అసోసియేట్ ఉద్యోగ తుది ఫలితాల్లో మార్కాపురం పట్టణంలోని నేతాజీ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి ఎం.గణేష్‌కుమార్ ఎంపిక కావడం అభినందనీయమని సంస్థ గౌరవ సలహాదారు కె.కాశిరెడ్డి పేర్కొన్నారు. శిక్షణ ఇచ్చిన సంస్థ అధ్యాపకులు తారక్, కాశిరెడ్డి, శేషు, గౌతమ్, ఫణీంద్రరెడ్డి అభినందించారు.


ఎం.గణేష్ కుమార్

అధికారులకు ఉత్తమ అవార్డులు

సాక్షి నెట్‌వర్క్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలకు చెందిన పలువురు అధికారులకు ఉత్తమ అవార్డులు దక్కాయి. ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ తదితరుల చేతుల మీదుగా అధికారులు ప్రశంస పత్రాలు అందుకున్నారు.


అవార్డులు అందుకున్న బండి బలరామిరెడ్డిల(అర్ధవీడు గురుకులం ప్రిన్సిపాల్), భాగ్యలక్ష్మి(కొమరోలు తహసీల్దార్), జ్యోతి(గిద్దలూరు ఐసీడీఎస్ సూపర్‌వైజర్), వి.కిరణ్(కంభం తహసీల్దార్), బి.నరసింహారావు(కంభం ఎస్సై)


కిలారి సుబ్బారావు(ఏలూరు వీఆర్వో), పి సుబ్బారావు(మార్కాపురం సీఐ), చిరంజీవిమ (మార్కాపురం తహసీల్దార్), పిచ్చయ్య(మార్కాపురం వెలుగు ఏపీఎం), ఎ.సురేష్(కొనకనమిట్ల తహసీల్దార్)

వరములివ్వు తల్లీ వరలక్ష్మీ..

మార్కాపురం టౌన్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని స్థానిక రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచరించారు. శ్రావణ మాసం నాలుగో శుక్రవారం కావడంతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు. స్థానిక జగదాంబ సమేత మార్కండేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని అర్చకులు వరుణ్‌తేజ, ఆంజనేయప్రసాద్ ప్రత్యేకంగా అలంకరి పూజలు చేశారు.మహిళలు వరలక్ష్మీ వ్రతాలు ఆచరించారు. ఈఓ చెన్నకేశవరెడ్డి, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.


వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

ఘనంగా మొహర్రం జియారత్ వేడుకలు


పీర్ల గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు

రాచర్ల: మండలంలోని చినగానిపల్లెలో పీర్ల పండగ ముగిసి 40 రోజులైన సందర్భంగా జియారత్ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు మకాన్‌లోని పీర్లను బయటికి తీసి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తుల కోలాహలం మధ్య గ్రామ వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ముజావర్లు షేక్.మహ్మద్‌ఖాశిం, షేక్.చాంద్‌బాషా, జమాల్‌సాహెబ్, పెద్ద బాదుల్లా, చిన్న బాదుల్లా, సర్పంచ్ పగడాల రమేష్, పగడాల రంగస్వామి పాల్గొన్నారు.

పాఠశాల ముఖద్వారం ఏర్పాటు అభినందనీయం

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు హైస్కూల్ ముఖద్వారాన్ని మాజీ ఉప సర్పంచ్ పాదిలి తిరుపతయ్య రూ.2 లక్షలతో నిర్మించడం అభినందనీయమని హెచ్ఎం ఆదినారాయణ, సర్పంచ్ పెరికె సుఖ్‌దేవ్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మించిన ఆర్చిని శుక్రవారం ప్రారంభించారు. గతంలో పీహెచ్‌సీకి అవసరమైన 30 సెంట్ల స్థలాన్ని తిరుపతయ్య విరాళంగా ఇచ్చారని వక్తలు కొనియాడారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న తిరుపతయ్య, ఆయన కుమారుడు లక్ష్మణరావును అభినందించారు. తిరుపతయ్య దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, మాజీ సర్పంచ్ పాదిలి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఉప్పుటూరి పెదవెంకటయ్య, సొసైటీ డైరెక్టర్ వేముల తిరుపతయ్య, పరిటాల సుబ్బయ్య, వేముల శ్రీనివాసులు, వంకాయలపాటి మాలకొండయ్య, పాదిలి మాలకొండ్రాయుడు, గోరంట్ల నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


పాఠశాల ముఖద్వారం వద్ద దాతలు, గ్రామస్తులు